# ప్రేమ పెళ్లి

## కాదంబరి వెంకటేశ్వరరావు

లలితా రామారావులు మేనత్త మేనమామ బిడ్డలు. ఏ ఆట ఆడినా ఏపాట పాడినా ఒకరినొకరు విడిచి వుండేవారు కారు. లలితకంటె రామారావే పెద్దవాడు. రామారావుకి 8 వత్సరములు, లలితకి ఆరు. వాళ్లిద్దరి అన్యోన్య ప్రేమ, స్నేహము చూచి ప్రకాశరావుగారు యిద్దరికి బొమ్మల పెళ్లిలాగున చిన్నప్పుడే వివాహం చేసేరు. అప్పటికి రామారావు ఐదో క్లాసు చదువుతున్నాడు. లలిత రెండో క్లాసు చదువుతూంది. సాయంకాలం స్కూలు వదిలిపెట్టగానే లలిత బావదగ్గర పాఠాలు చెప్పించుకుంటూ వుండేది.

★

లలిత చిన్నపిల్ల అవటంచేత పెళ్ళి అంటే ఏమిటో మొగుడు అంటే ఎవరో తెలిసేదికాదు. లలితతల్లి కాంతమ్మగారు 'బావ తనకు మొగుడవుతాడని' మొదలైనవన్నీ చెప్పేది. కాని ప్రకాశరావుగారు. 'ఇప్పణ్ణుంచీ ఎందుకు చెప్పటము. చిన్నపిల్ల దానికేమి తెలుస్తుంది. లేనిపోని గొడవలన్నీ చెప్పి పిల్ల మనసు కలవరపెట్టేకంటె పెద్దయ్యాక చెప్పవచ్చు' అంటూ భార్యమీద కోపపడేవారు.........ఒకరోజు సాయంకాలం పాఠశాల వదలిపెట్టగానే లలిత యింటికి వచ్చింది. కాంతమ్మగారు దొడ్లో పని సుకుంటున్నారు. లలిత మెళ్ళో మంగళసూత్రం తీసి తల్లిదగ్గరకు పరుగెత్తి వెళ్లి 'అమ్మా వ్రూళ్లోకి దొంగలు వచ్చేరట. వాళ్ళ చిట్టి మెళ్లో గొలుసు దొంగిలించారట. యిదిగో యిదిదాయి' అంటూ తల్లి చేతికిచ్చింది. కాంతమ్మగారు తెల్లపోయేరు.' అన్నా ఎంతపని చేసింది. మంగళసూత్రమైనా లెక్క చేసింది కాదు' అంటూ పిల్లని నాల్గు చీవాట్లు పెట్టింది. లలిత ఏడుస్తూ పుస్తకాలు తీసుకొని బావదగ్గరకు చదువుకోటానికి పోయింది.

★

అది ప్రశాంత సమయం. వెన్నెలపిండి ఆరబోసినట్లుగా వుంది. లలితా రామారావులు వాళ్ల డాబామీద చెరో కుర్చీలో కూర్చొని వున్నారు. లలిత పాఠం చదువుతోంది. 'సత్యవంతుడు ఆపుష్పోద్యానవనమున విహరించుచుండు సావిత్రిని గాంచి ముగ్ధుడై ఆమెను తన భార్యగా బడయగోరెను సావిత్రియు సత్యవంతుని గాంచి మోహవివశయై ఆతని భర్తగా చేకొనదలంచెనో. అట్లు వారిరువురి ప్రేమ శుక్లపక్షచంద్రునివలె దినదినాభివృద్ధి చెందజొచ్చె' అని చదువుచూ పాఠం ఆపుచేసింది. 'బావా ప్రేమ అంటే ఎవరు? నాకేం తెలీలేదు. అర్థం చెప్పవూ....రామారావు చిరునవ్వు నవ్వేడు. 'సరే అలాగే చెబుతా ముందు. నాకు కాసిన్ని మంచినీళ్ళు తీసుకురా'. చెప్పినది తడవుగా ఒక గ్లాసుతో మంచినీళ్లు తీసుకువచ్చింది......'నాకొద్దు. తీసుకపో...ఎందుకు తెచ్చేవు' 'నీవు తెమ్మనావు గనక తెచ్చాను'. అయితే నువ్వు త్రాగుతేకాని త్రాగను' అన్నాడు రామారావు, 'అలాగే తాగుతాను' అని కొద్దిగా త్రాగింది. పక్కున నవ్వేడు రామారావు. 'ఎందుకు నవ్వేవు అని అడిగింది లలిత. 'ప్రేమ అంటే అదే. ప్రేమచేత నేకదా నీళ్లు తీసుకువచ్చేవు. త్రాగమంటే త్రాగేవు కూడాను.' అంటూ ఆమె ముఖం ముద్దుకొన్నాడు. 'అబ్బ దొంగ బావా. నీ సంగతి మా నాన్నగారితో చెపుతా వుండు నాబుగ్గలు కొరికేవని' అంటూ బావ బుగ్గమీద తేలికైన లెంపకాయవేసి మెరుపులా మాయమైంది.

★

మరికొన్నాళ్ళకి ఆవ్రూళ్ళో రామారావు చదువు అయిపోయింది. బి. ఎ. చదవటానికి చెన్నపట్టణము వెళ్ళేడు. యిక లలితకు చదువు చెప్పేవాళ్లు ఎవరూ లేకపోయారు. మరికొన్నాళ్లకి లలితనుకూడా చదువుకి మద్రాసులో వున్న అడయారుకి పంపేరు. లలిత పదిహేను ఏళ్ల యౌవ్వనంలోవున్న యువతి. లలిత నిర్మల ప్రేమనుగూర్చి వ్యాసాలు వ్రాసేది, అప్పుడప్పుడు స్కూల్లో ఉపన్యాసాలుకూడా యిచ్చేది........

'ప్రేమ అనేది ఒక వ్యక్తిగాదు. ఒక స్వరూపము

కాదు. ప్రేమకు అర్థము ప్రేమయే. ప్రేమలేని వస్తువు లేదు. భగవంతుని సృష్టిలో ప్రతి జంతువు, ప్రతి ప్రాణియూ, ప్రేమ కలవే. ప్రేమలేని జీవనము వ్యర్థము. మన సంఘములో చాలా అన్యాయము జరుగుచున్నది. తలిదండ్రులు కొందరు తమ ముక్కు పచ్చలారని పసిబిడ్డలకు ప్రేమలేని వింతవింత బొమ్మలపెండ్లిండ్లు చేయుచూన్నారు. అదియే ప్రేమకు విఘాతము కలుగజేయుచున్నది. బాల్యవివాహములు ఎంతమాత్రము ఆచరణీయములు కావు. మనకు ప్రేమయే కారణము. కావున బాల్య వివాహములు ఎంతమాత్రము జరుగకుండు లాగున ప్రచారము చేయవలయును. అప్పుడే మనము వనితాలోకమునకు మహోపకారము చేసినవారల మౌదుము. మన జీవితములు ధన్యము అని ఒకరోజున ప్రేమనుగూర్చి వుపన్యాసం యిచ్చింది.

వేసంగి శెలవులు సమీపిస్తున్నాయి. ప్రకాశరావుగారు, కూతురు అల్లుడు యింటికి రాగానే యేలాగైన కార్యం చేద్దామనితత్ప్రియత్నంలో వున్నారు. కాని ఏలాగ? ఒకవేళ లలితకు రామారావు తనభర్త అని తెలిసి తాను వాళ్ళిద్దరిని గూర్చి తెలియచెప్పి ఆతుదిరంగం కాస్తా జరిపేద్దామని సంకల్పించుకొన్నారు.

ఒక రోజున లలితదగ్గరనుంచి వుత్తరం వచ్చింది. ప్రకాశర్నావుగారు ఆతురతతో కవరు చించి చూచేరు. నిర్విణ్ణుడయ్యాడు. ముఖము కళావిహీనమైంది, 'లలితకి రామన్‌కి 20-వ తేదీని పెళ్లిట.' అని ఒక శుభ లేఖ వుంది. తన తప్పిదనానికి చాలా విచారించేరు. 'అడయారులో పెళ్లిట' అని భార్యతో చెప్పేరు. 'ఐంది అనుకున్నంతా నామాట విన్నారుకారు. అనుభవించండి. అమ్మాయిని వెనకవేసుకు వచ్చేవారు' అని గొల్లుమంది; కాంతమ్మగారు, చిన్నపిల్ల కదా ఇప్పణ్నుంచీ చెప్పి పిల్ల మనసు కలవరం పెట్టేకంటె పెద్దయ్యాక చెప్పొచ్చు అనుకున్నారుగాని యీలా జరుగుతుందని అనుకుంటే మొదటే చెప్పి వుండేవారు. తక్షణం మద్రాసు ప్రయాణం కట్టి అడయారు జేరుకున్నాడు. రామన్ ఇల్లు ఎక్కడో వాకబుచేసి ఇంటికి వెళ్ళేరు. రామారావు కనిపించేడు. 'ఏం రామారావు యిక్కడ వున్నావు' అని ప్రశ్నించేరు. 'లలిత పెళ్ళికి వచ్చా. మీరుకూడా అందుకేనా ఏమిటి? ఇది మన విడిది. లలిత విడిది కొంచెం దూరంగా వుంది.' 'అయితే రామన్ చవటఏడి? నీవు యీలా దద్దమ్మలాగు చూస్తూన్నావేమి నీ భార్యను ఇంకోడు వివాహమాడుతూంటే.' 'ఉండండి మామయ్యా పెళ్ళికూతురు బయలుదేరే వేళ అయినది యిప్పుడేవస్తా'

'ఆరిద్విపాదపశువా!'

★

లలిత మేళతాళములతో టి ఖద్దరు వస్త్రాలు ధరించి పూలమాలతో విడిది ప్రవేశించింది. ప్రకాశరావుగారు చిత్ర ప్రతిమవలె నిలబడిపోయారు. ఖద్దరు ధారియై పెళ్ళి కుమార్డు పెళ్ళికూతుర్ని ఎదుర్కొని ఒకరి మెళ్ళో ఒకరు పుష్పహారాలు వేసుకున్నారు. పెళ్ళి కుమార్డు బావే ప్రకాశరావుగారు పట్టరాని సంతోషంతో దంపతుల్ని దీవించేరు. 'నాన్నా ఆనాటి పెళ్ళి మీకర్థం అయింది. యీనాటి 'ప్రేమ పెళ్ళి' మీకర్థం అయింది అని చిరునవ్వుతో పలికింది.


## చేతిపనులవర్తకరహస్యబోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1. రూపాయి. పోస్టుఖర్చులు 5 అణాలు.

కొక్కోకము

స్త్రీపురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్దపుస్తకము. ధర రు 1-0-0. పోస్టు. ఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

దాంపత్య మర్మములు.

పడకటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములలో 102 పేజీలుగల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టు ఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదపా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల,
అరుణాచల మొదలివీధి, 18 బీటు, మద్రాసు.